

డ్రోన్ కెమెరాలతో నేరాలు నియంత్రణ

కాశీబుగ్గ డిఎస్‌పి వెంకట అప్పారావు

విశాలాంధ్ర - పలాస : క్షేత్ర స్థాయిలో నేరాలు నియంత్రణకు డ్రోన్ కెమెరాలు పోలీసులకు ఎంతగో ఉపయోగపడతాయని కాశీబుగ్గ డి.ఎస్.పి వి.వెంకట అపారావు అన్నారు. శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో డ్రోన్ కెమెరాలతో పరిసరాలను పరిశీలించారు. డ్రోన్ కెమెరాల సహాయంతో ఓపెన్ డ్రింకింగ్, గంజాయి వినియోగం, రవాణా, పేకాట నిర్వాహణ వంటి అసంఘిక కార్యక్రమాలపై నిఘా పెట్టడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. డ్రోన్ వినియోగంపై స్థానిక సిబ్బందికి శిక్షణ ఇచ్చి వారికి అప్రమత్తం చేస్తున్నారు.

మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - జలుమూరు : మహాశివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఉండరాదన్నారు. ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడు రోజులు పాటు (ఈ నెల 26,27,28 తేదీల్లో) జరుగనున్న మహాశివరాత్రి మహోత్సవ వేడుకల ఏర్పాట్లు పై శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో శనివారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఎంత మంది వస్తున్నది తదితర వివరాలను ఈఓను ఆయన అడిగి తెలుసుకున్నారు. లైటింగ్, డెకరేషన్ ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈఓ ని ఆదేశించారు. తాగునీటి సౌకర్యం అంతా ఈఓ చూసుకోవాలని, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ భాషాతో ఎంత జనాభాకు ఎంత తాగు నీరు అవసరమో చర్చించి తెలియజేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఉండాలని చెప్పారు. మొబైల్ టాయిలెట్లు ఎనిమిది అవసరం అవుతాయని చెప్పారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి శానిటేషన్ చేయించాలన్నారు. భక్తులు ఎక్కడ నుండి వస్తున్నదీ అడుగగా టెక్కలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, సరుబుజ్జిలి, కొమనాపల్లి, ఆమదాలవలస, హిరమండలం, గొట్టాబ్యారేజి, కరకవలస, పాలకొండ,

రాయిఘడ్, తదితర ప్రాంతాల నుండి భక్తులు వస్తారని ఈఓ కలెక్టర్ కు వివరించారు. శ్రీముఖలింగం గ్రామానికి అందుబాటులో ఉన్న చల్లవానిపేట జంక్షన్, కొమనాపల్లి, కరకవలస పంచాయతీల నుండి క్లీనింగ్ కు సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిపిఓను ఆదేశించారు. మెడికల్ టీం 4, అంబులెన్స్ లు 4 ఉండాలని డిఎంహెచ్ఓను చెప్పారు. మెడికల్ టీంలు 24 గంటలు ఉండాలని చెప్పారు. చల్లవానిపేట జంక్షన్ వద్ద పార్కింగ్ కు స్థలం ఉందని టెక్కలి డిఎస్పీ ఎవిఎస్ఎన్ మూర్తి కలెక్టర్ కు వివరించారు. జనాలని నియంత్రించడానికి బారికేడింగ్, నది వద్ద లోపలి కొంత వరకు ఉండాలని చెప్పారు. వచ్చే భక్తులకు రక్షణ కోసం సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నదిలో ఎంతవరకు వెళ్లాలనేది లిమిట్ ఉంటుందని చెప్పారు. కంట్రోల్ రూం ఎక్కడ ఏర్పాటు చేస్తున్నది డిఎస్పీ ని ఆయన అడిగి తెలుసుకున్నారు. వంశధార నది నీరు ఎంత ఉన్నదీ ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశిస్తూ జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ నుండి డిఎం శర్మ మాట్లాడుతూ భక్తుల రవాణాకు ఇబ్బందులు లేకుండా బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. నది వద్ద మహిళలు స్నానాలు అనంతరం డ్రస్ ఛేంజింగ్ రూంలు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. దేవస్థానం నుండి మహాశివరాత్రి వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లు పై ఆలయ ఈఓ ప్రభాకర రావును కలెక్టర్ అడుగగా దర్శనాలకు వచ్చే భక్తులకు లైన్లు, టెంట్లు, తాగునీరు, ఉచిత ప్రసాదాలు, తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు ఇఓ కలెక్టర్ కు వివరించారు. మొట్టమొదట స్వామి దర్శనం అనంతరం నదిలో స్నానంనకు వెలతారని పేర్కొన్నారు. టికెట్ దర్శనం, ఉచిత దర్శనాలు ఉంటాయన్నారు. 26న ఉదయం 3 గంటలకు దర్శనం ప్రారంభమవుతుందని, అక్కడ నుండి దర్శనాలు కొనసాగుతాయని కలెక్టర్ కు తెలిపారు. దేవాలయంలో ఏర్పాట్లు భక్తులకు సౌకర్యంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నదిలో స్నానాలకు వెళ్లే మార్గంలో డ్రోన్లు ఏర్పాటు చేయాలని ఆర్డీవో సాయి ప్రత్యూషను ఆదేశించారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, టెక్కలి డిఎస్పీ ఎవిఎస్ఎన్ మూర్తి, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్ పట్నాయక్, డిఎంహెచ్ఓ బాలమురళీకృష్ణ, తహసీల్దార్ రామారావు, శ్రీముఖలింగం సర్పంచ్ టి. సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ తర్ర బలరాం పాల్గొన్నారు.

దేవాలయం పనులు పరిశీలించిన ఈఈ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బీచ్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం పనులను విశాఖపట్టణం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి గుడి ఇంజినీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సీహెచ్ వెంకట రమణ మరియు జి. యస్వంత్ శ్రీరామ్ వచ్చి ఆయల నిర్మాణంను పరిశీలించారు. అనంతరం ఆలయం, గర్భగుడి, ఇతర భాగాలను కొలతలు వేసి వాస్తు వివరాలను లెక్కకట్టారు. అన్ని సక్రమంగా ఉన్నాయని తెలపడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు ఇన్స్పెక్టర్ సిహెచ్. జితేంద్ర, జి.రమేష్, ఆలయ ధర్మకర్త బి.పాపయ్య రెడ్డి, ఆరంగి మధు, పాండవ చంద్రశేఖర్, ఎం.సీతారం,పొల్లాయి. దుర్యోధన,పొల్లాయి మండల హిమాచలం,రాజేష్, లోకనాధం బెహరా పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని సమస్య పరిష్కరిస్తామని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించి ప్రజా దర్బార్ శనివారం నిర్వహించారు. విశేషంగా ప్రజలు నియోజక వర్గం నుంచి వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యేలకు విన్నవించుకున్నారు. సమస్య ఏదైనా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని శంకర్ తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు గాని రహదారులు గాని సిమెంట్ రోడ్లు గాని కొళాయిలు గాని సాగునీటి సమస్యలు గానీ త్రాగునీటి సమస్యలు గానీ ఇలా ఏ సమస్యనైన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సమస్య పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. సమస్యలు విన్నవించుకునేందుకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : యువత అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రముఖ వైద్యులు,జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ ఆకాంక్షించారు. నగరంలోని జానకిరామ్‌నగర్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ స్టడీ సెంటర్ ను శనివారం డాక్టర్ దానేటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇటువంటి స్టడీ సెంటర్లను వినియోగించుకొని తాము అనుకున్న లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య విజయాలను అందిస్తుందని వివరించారు. నోటిఫికేషన్ల వచ్చినప్పుడు హడావిడిగా చదివే కంటే ముందుగానే ప్రిపేర్ అయి ఉండి వచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. యువతే దేశానికి వెన్నుముక అని, ఎక్కడైతే యువత సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తారో ఆ దేశం అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలపై దృష్టి సారిస్తూనే స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని వివరించారు. విద్యార్థులు స్టడీ సెంటర్లకు రావడం ద్వారా వారికి కావల్సిన పుస్తకాలు అందుబాటులో ఉంటుందని, గ్రూప్ డిస్కషన్స్‌కు అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో విశాఖపట్నం, రాజమండ్రి వంటి ప్రాంతాల్లో ఇటువంటి స్టడీ సెంటర్లు ఉండేవని, శ్రీకాకుళంలో స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా.బొడ్డేపల్లి సురేష్, రవికుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థుల పరీక్షకు సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - పొందూరు : తాడివలస ఉన్నత పాఠశాలలో చదువుతున్న 56 మంది విద్యార్థులకు స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో క్యాషియర్ గా పనిచేస్తున్న వైదా రాజశేఖర్ పరీక్ష వ్రాసుకునేందుకు వీలుగా అట్టలను వితరణగా అందజేశారు.వీటితో పాటు మూడు రకాల పెన్నులు, స్కేల్ కూడా అందజేశారు.వచ్చే మార్చిలో జరుగనున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు.పరీక్షలంటే భయం వీడి ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య, ఉపాధ్యాయులు మెట్ట అనంతభట్లు, గోపాలశెట్టి సాయికుమార్, బ్యాంకు మిత్ర తమ్మినైన ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్మీ జేసీవో మృతి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం అక్కుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి కాస జానకిరావు శనివారం మృతి చెందారు. కాస జానకిరావు ఆర్మీ ఉద్యోగంలో బాధ్యతలు చేపట్టి దేశ రక్షణలో ఎన్నో సేవలును అందించి జూనియర్ కమాడెంట్ ఆఫీసర్ ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం హెచ్ పి సి ఎల్ కంపెనీలో సెక్యూరిటీ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో సేవలందించారు. అటు దేశ రక్షణలోనూ ఇటు గ్రామ సేవలోనూ మంచి గుర్తింపు పొందిన వ్యక్తి జానకిరావు అని అక్కుపల్లి శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద రావు అన్నారు.ఆయన మృతి గ్రామానికి తీరని లోటు అని తెలిపారు.

సీఎం సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గార మండలం శాలిహుండం గ్రామానికి చెందిన శాలిహుండం యశ్వంత్ అనే యువకుడు యాక్సిడెంట్లో తీవ్రగాయాలు ఆడడంతో వైద్య సహాయం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి 2లక్షలు 40వేలు చెక్కును శ్రీకాకుళం నియోజకవర్గ శాసన సభ్యులు గొండు శంకర్ యశ్వంత్ కుటుంబానికి తమ క్యాంప్ ఆఫీసులో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబాలు ఆపదలో ఉండేటప్పుడు ఆదుకునే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని. నిరుపేద కుటుంబాలను గుర్తించి సీఎం సహాయని ద్వారా వారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇది పేదల ప్రభుత్వమని పేదలు ఇటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాల ఆదుకుంటాం మనీ అన్నారు. సీఎం సహాయ నిధి క్రింద ఎన్నో కుటుంబాలు ఆర్థిక స్వావలంబన కలిగిందని అన్నారు. ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం ముందుంటుందని ప్రజలు గుర్తించాలని, తెలిపారు. తన కుటుంబాన్ని ఆదుకున్నారని సీఎం సహాయ నిధి కింద సహాయం అందించడంలో శాసనసభ్యులు శంకర్ ప్రయత్నించారని, ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని యశ్వంత్ కుటుంబ సభ్యులు తెలిపారు.

గ్రామ పంచాయతీలలో ఇంటింటా చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఇంటింటా చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని రెండురోజులపాటు నిర్వహిస్తున్నట్లు డీపీవో కె. భారతి సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో అధికారులంతా క్షేత్రస్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. ఉదయం 6 గంటలకే అధికారులంతా పంచాయతీల్లో విధులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. రెండురోజుల్లో వంద శాతం చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న చెత్త కుప్పలు, రోడ్ మార్జిన్, రోడ్ పక్కన పశువుల పేడదిబ్బలు తొలగించి, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు. పేర్కొన్నారు. సేకరించిన చెత్త సేకరణ వివరాలను పీఆర్ ఆన్లైన్ యాప్లో నమోదు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరుపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

ఎంఎల్సీ అభ్యర్థి వర్మ తరపున కూటమి నేతల ప్రచారం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ఎచ్చెర్ల మండలంలో కూటమి నేతలు శనివారం ప్రచారం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్శిటీలోని అధ్యాపకులను కూటమి నేతలు కలిసి వర్మను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం మద్దతు ప్రకటించిన వర్మను గెలిపించడం వల్ల ప్రయోజనం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి విశ్వక్సేన్, కూటమి నేతలు వావిలవల్లి రామకృష్ణ, తమ్మినేని శ్రీనివాసరావు తదితర లు పాల్గొన్నారు.

మత్స్యకారుల వలకు చిక్కిన 28 కిలోల కచ్చా చేప

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని డి.మత్స్యలేశం గ్రామానికి చెందిన మత్స్యకారుల వలకు శుక్రవారం 28 కిలోల కచ్చా చేప చిక్కింది. ఔషద తయారీలో వినియోగించే ఈ చేప మార్కెట్లో మంచి రేటు పలుకుతుందని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ చేప ఆడదైతే కిలో 4 వేలు, మగదైతే కిలో 12 వేల రూపాయల వరకు ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. రింగు వలలో వేటాడగా ఈ చేప చిక్కినట్టు మత్స్యకారుడు మద్దు లక్ష్మణరావు తెలిపారు. ఆరు నెలల క్రితం కూడా ఇదే రకమైన 30 కిలోల కచ్చా చేప వలకు చిక్కిందని తెలిపారు. ఇలాంటి చేపలు అరుదుగా లభిస్తుంటాయని, ఒడిసా వంటి ప్రాంతాల్లో దీనికి ఎక్కువ కొనుగోలు చేస్తుంటారని మత్స్యకారులు చెబుతున్నారు.

డిజిటల్ అసిస్టెంట్ సస్పెండ్

విశాలాంధ్ర - మందస : మండలం లోహబంధ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బుఖారి ను సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సర్వీస్ ఛార్జ్ మొత్తం రూ. 96 వేలు కు సంబంధిత ఖాతాలకు జమ చేయనందున సస్పెండ్ వేటుపడినట్లు సమాచారం. ఈ మేరకు శుక్రవారం జిల్లా అధికారులు మందస మండల పరిషత్ కార్యాలయానికి ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ - టెక్కలి : ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి(ఏపిఎన్ పి ఎస్) ఆధ్వర్యంలో డిసెంబర్ 22వ తేదీన జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ నమూనా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు స్థానిక ఎస్విఆర్కె కళాశాలలో ర్యాంకులు పురస్కార సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉండే భయం పోగొట్టాలని, గ్రామీణ ప్రాంతంలో ఉండే విద్యార్థులు కూడా మంచి విద్యావంతులు కావాలని, నేటి విద్యార్థులు రేపటి భావి భారతపౌరులని, కాలమును వృధా చేయకుండా విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, తమ శ్రమను పెట్టుబడిగా పెట్టాలని, అప్పుడే వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. ఎంసెట్ నుంచి ప్రథమ స్థానం కే చరణ్, ద్వితీయ స్థానం హర్షవర్ధ, తృతీయ స్థానం స్ఫూర్తి కైవసం చేసుకోగా, నీట్ నుండి ప్రథమ స్థానం కీర్తన, ద్వితీయ స్థానం అస్మిత, తృతీయ స్థానం గౌతమి కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, మధు, పాపారావు, శ్రీను, నాగరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వినూత్న రీతిలో చెత్త సేకరణ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పంచాయతీలో శనివారం వినూత్న రీతిలో చెత్తసేరణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు మేరకు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీధుల్లో చెత్త సేకరణ కార్మికులతో నడుస్తూ మైకు ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. తడి చెత్త, పొడి చెత్త తీసుకు వచ్చి సేకరిస్తున్న వాహనాలలో వేయాలని గ్రామస్తులను కోరారు. పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కలిగించారు.

త్రాగునీరు లేక బకెట్లతో వీధి ప్రజలు నిరసన

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఇటీవల కొద్దిరోజుల నుండి త్రాగడానికి మంచినీరు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే మంచినీరు కొళాయి లైన్లు వద్ద మరమ్మత్తులు చేయడంతో గతంలో నీరు వచ్చే 8,9వ లైన్ లో కొళాయిలు ప్రస్తుతం బంద్ అయిపోయాయని స్థానిక వీధివాసులు వాపోతున్నారు. ఈ సందర్భంగా తక్షణం త్రాగు నీరు అందించాలని, కొళాయి లైన్లు పరిశీలించాలని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు డిమాండ్ చేశారు. అనంతరం బకెట్లతో వీధి ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనలో గేదెల సుబ్రహ్మణ్యం, తలగాన ఉగాది, నరసమ్మ, సావిత్రి,లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో 'పద్మావతి' విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - నరసన్నపేట : జిల్లా నెహ్రూ యువ కేంద్రం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని, బెవర హారిక ప్రతిభ కనబరిచిందని కళాశాల డైరెక్టర్, సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ అథ్లెటిక్స్ వంద మీటర్ల పరుగు పందెంలో హారిక ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఈ సంధర్భంగా నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్, కె.వెంకట్ ఉజ్వల్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారని, అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కల్గిఉండాలని, విజేతలు రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే తరహా ఫలితాలు కనబర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్‌శ్రీ, సిఈఓ, బి.ప్రసాదరావు, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, హారికను కళాశాల డైరెక్టర్, దుర్గాప్రసాద్, సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

క్వారీ కార్మికులపై టీచర్ దందా..పోలీసులకు కార్మికుల ఫిర్యాదు

విశాలాంధ్ర - ఆమదాలవలస : నియోజకవర్గంలోని సరుబుజ్జిలి బూర్జ ఆమదాలవలస మండలాలకు చెందిన క్వారీ కార్మికులపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు దందా వ్యవహరిస్తున్న తీరుపై కార్మికులు నిరసన తెలుపుతూ పోలీసు లకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బూర్జి మండలం కొరగాం రెవె న్యూ పరిధిలో ఉన్న ముంగెన్న కొండపై 20 సంవత్సరాల నుండి సుమారు 150 కుటుంబాలు రాళ్ల తవ్వకాలతో జీవనోపాధి పొందుతున్నామని కార్మికులు తూలుగు శ్రీరాములు, గొజ్జల సింహాచలం, గుద్దల చంద్ర, గుజ్జుల రమణ, తాడేల మల్లేష్, తాడేల కృష్ణ, వి రమణ, పిట్ట దాలయ్యలు పోలీ సులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ముంగన్న కొండ పరిసర ప్రాంతాల్లో ఆనుకుని ఉన్న ప్రభుత్వ డీ పట్టా భూములను రొట్ట వలస గ్రామా నికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొనుగోలు చేసి క్వారీ కార్మికుల పై పెత్తనం చెలాయిస్తున్నా డని ఆరోపించారు. క్వారీ ప్రాంతానికి చేరుకోవా లంటే తాను కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిలో నడవడానికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ దందా చేస్తున్నారని ఆరోపించారు. బ్రతుకు తెరువు లేక గత పది సంవత్సరాల నుండి నెల వారి సుంకం చెల్లిస్తూ కూలి పని చేసుకునే వాళ్ళ మని వారు తెలిపారు. అయితే గత కొంతకాలం నుండి క్వారీలో సరైన ఉపాధి లేక ఇతర ప్రాంతా లకు వలస వెళ్లి అక్కడ కూడా పనులు లేకపోవ డంతో పొట్ట చేత పట్టుకుని తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నామని వారు అన్నారు. మళ్లీ క్వారీ పని తో కుటుంబాలను పోషించుకోవాలని ఆలోచనతో ఇటీవల రాళ్ల తవ్వకాలకు వెళ్ళగా సదరు ఉపా ధ్యాయుడు ప్రతి నెల ఒక్కో క్వారీ కార్మికుల బృం దం పదివేల రూపాయలు చెల్లిస్తేనే డీ పట్టా భూ ములలో నడవడానికి అంగీకరిస్తానని హుకం జారీ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని క్వారీ కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. పలు సందర్భాలలో క్వారీ కి చెందిన పెద్దలకు ఈ విషయం పరిష్కరించాలని కోరినప్పటికీ సదరు ఉపాధ్యాయుడు యొక్క గత చరిత్ర తెలిసిన వ్యక్తులు ఎవరు తమకు న్యాయం చేయలేదని తెలిపారు. దీంతో చేసేది లేక ఆమదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు బూర్జ పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసి సదరు ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకొని తమ కుటుంబాలను పోషించు కునే విధంగా క్వారీలో రాళ్ల తవ్వకం ద్వారా ఉపా ధి అవకాశాలు కల్పించాలని కార్మికులు ఆ ఫిర్యా దులో కోరారు.

శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో 'సైన్స్ డే వారోత్సవాలు'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక మారుతీనగర్-2వ వీధిలో ఉన్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో ఈ నెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకూ ముందస్తు సైన్స్ డే వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయని స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి, బోర రామారావు తెలిపారు. శనివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ 1వ తరగతి నుండి 9వ తరగతి వరకూ టాలెంట్ టెస్ట్ నిర్వహించామని, ఈ టెస్ట్‌లో సుమారు 850మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. అలాగే 24వ తేదీన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకూ సైన్స్ ఎక్స్పో నిర్వహిస్తామని, అనంతరం 25వ తేదీన 6వ తరగతి నుండి 9వ తరగతి వరకూ సైన్స్ ఎక్స్పో నిర్వహిస్తామన్నారు. 28వ తేదీన సైన్స్ డే సంధర్భంగా స్కూల్‌లో ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమాలు నిర్వహించి, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలైన విధ్యార్థులకు బహుమతి ప్రధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా షెడ్యూల్డ్ కులాల జనగణన జరిపించండి

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కోరిన దళిత సంఘాల జేపీసీ నేతలు

- బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏప్రిల్ 14లోగా పూర్తి చేయాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : షెడ్యూల్డ్ కులముల జాబితాలో ఉన్న కులాల జన గణన పారదర్శకంగా జరిపించాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను దళిత సంఘాల జెఏసి నేతలు తైక్వాండో శ్రీను, డా.కంఠ వేణులు కోరారు. జిల్లా కలెక్టర్ ను వారు కలుసుకుని వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో తప్పులతడకగా జరిగిన ఎస్సీ కులాల జనాభా ఆధారంగా కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని చూస్తున్నట్లుగా ఉందని, ఎస్.సి కులాల జనగణన పారదర్శకంగా పూర్తి చేసిన తర్వాతనే వర్గీకరణపై దృష్టి పెట్టాలని వారు కోరారు. అలాగే శ్రీకాకుళం నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణ పనులను బాబాసాహెబ్ జయంతి ఏప్రిల్ 14లోపు పూర్తి చేసేలా చూడాలని వారు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేసారు. శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అంబేద్కర్స్ కాంస్య విగ్రహ పనులు పూర్తి చేసేలా చూస్తామని జిల్లా కలెక్టర్ దళిత సంఘాల జెఏసి నేతలకి తెలియజేసారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జెఏసి నేతలు తైక్వాండో శ్రీను,డా.కంఠ వేణులు మాట్లాడుతూ రాజ్యాంగస్పూర్తికి విరుద్ధంగా సుప్రీంకోర్టు షెడ్యూల్డ్ కులాలను వర్గీకరించాలని తీర్పును ఇచ్చిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శిస్తుందని ధ్వజమెత్తారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ను నియమించి వర్గీకరణను త్వరితగతిన చేయాలని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సచివాలయాల వారీగా నవశకం లబ్ధిదారుల కోసం ఎస్సీ కులాల జనాభా గణనను చేసినా అపారదర్శకంగా దాన్ని అప్పట్లో చేసారని ఆరోపించారు. ఇప్పుడు ఆ లెక్కలను తీసుకుని కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సిద్ధపడటం సరికాదని తెలిపారు. పారదర్శకంగా ఎస్సీ కులాల జనగణనను పూర్తి చేసిన తర్వాతనే వర్గీకరణ కోసం ముందుకు వెళ్లాలని డిమాండ్ చేసారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను కలసి వినతిపత్రం అందజేసినట్లుగా వారు పేర్కొన్నారు. అలాగే బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం నిధులు మంజూరయ్యాయని, ప్లాన్ ను రెఢి చేసారని పనులు జరుగని విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళినట్లుగా తెలియజేసారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి జరుగనున్న దృష్ట్యా ఆ లోగా పనులు పూర్తి చేసేలా చూడాలని కోరినట్లుగా తైక్వాండో శ్రీను,డా.కంఠ వేణులు తెలియజేసారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలను నియోజవర్గ ప్రజలు హాజరై, విన్నవించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామాల పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తామని, నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, వినతులు స్వీకరించటమే కాకుండా సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లో మాట్లాడి, సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, బగ్గు అర్చన తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి: 2
శ్రీకాకుళం
ఆదివారం 23, ఫిబ్రవరి 2025

మందసలో అర్ధరాత్రి చోరీ

విశాలాంధ్ర-మందస: మందస కొత్త వీధి లో ఉన్న శ్రీ సత్యసాయి కమల్ బిల్డింగ్ మెటీరియల్స్ షాప్ అండ్ గోడౌన్ లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చోరీ జరిగింది. షాపులో నిల్వ ఉన్న సుమారు లక్ష రూపాయలు వరకు దొంగలు దోచుకుపోయారు. షాపు మరియు గోడౌన్ వెనుక భాగం నుంచి షాపులోకి దొంగలు ప్రవేశించి ముందు భాగంలో పక్కన ఉన్న ఇనుము తలుపులు తాళాలు విరగ గొట్టి షాప్ లోపలికి చొరబడ్డారు.షాప్ లోపల ఉన్న సీ సీ కెమెరాలకు సంబంధించిన వైర్లు కట్ చేశారు.విద్యుత్ బల్బులను పీకేశారు .ఈ చోరీ సంఘటన సంచలనంగా మారింది .మందస బస్ స్టాండ్ కు దగ్గర లో ఉన్న ఈ షాప్ లో దొంగ తనం జరగడంతో వ్యాపారులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంఘటనపై షాప్ యజమానులు ఇప్పిలి వేంకటేశ్వర రావు మద్ది నవీన్ పోలీసులకు పిర్యాదు చేసారు సంఘటన స్థలానికి ఎస్ ఐ . కె.కృష్ణ ప్రసాద్ చేరుకొని పరిశీలించారు.పోలిసులు దర్యాప్తు జరుపుతున్నారు.

సంతబొమ్మాలిలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మేజర్ పంచాయితీలో గల బిసి కాలనీలో పొక్లెయిన్‌తో జంగిల్‌ను తొలగించారు. స్థానిక పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, సంతబొమ్మాలి పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీసీ కాలనీలో ఉన్న సాయిబాబా మందిరం పక్కన పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. జంగిల్ ని తొలగించి పంచాయతీలు గల చెత్తను తరలించే వాహనాలతో డంపింగ్ యార్డ్ కు తరలించే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

నమ్మిన నేతలకు పార్టీ పదవులు

విశాలాంధ్ర - కొత్తూరు: వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషితో పాతపట్నం నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులుగా సవర సింహాద్రిని నియంచారు. నియోజిక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు ఆగతముడి నాగేశ్వరరావుని నియమించారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వారు శాలువా కప్పి సత్కరించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక కార్యకర్తకు వైసీపీ పార్టీ గుర్తిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణరావు, కొత్తూరు మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, సర్పంచ్ ధర్మారావు, సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్, ఎంపీటీసీ వనమ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మత్స్యకారుల వలకు చిక్కిన 28 కిలోల కచ్చా చేప

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: మండలంలోని డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన మత్స్యకారుల వలకు శుక్రవారం 28 కిలోల కచ్చా చేప చిక్కింది. ఔషద తయారీలో వినియోగించే ఈ చేప మార్కెట్లో మంచి రేటు పలుకుతుందని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ చేప ఆడదైతే కిలో 4 వేలు, మగదైతే కిలో 12 వేల రూపాయల వరకు ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. రింగు వలలో వేటాడగా ఈ చేప చిక్కినట్టు మత్స్యకారుడు మద్దు లక్ష్మణరావు తెలిపారు. ఆరు నెలల కిత్రం కూడా ఇదే రకమైన 30 కిలోల కచ్చా చేప వలకు చిక్కిందని తెలిపారు. ఇలాంటి చేపలు అరుదుగా లభిస్తుంటాయని, ఒడిసా వంటి ప్రాంతాల్లో దీనికి ఎక్కువ కొనుగోలు చేస్తుంటారని మత్స్యకారులు చెబుతున్నారు.

6వ తరగతిలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం రాజపురం ఆదర్శ పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరంకు గాను 6వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతిలో ప్రవేశం కొరకు ఆన్లైన్లో మార్చి 31వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్నవారు ఏప్రియల్ 20వ తేదీన రాజపురం మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందని,అందులో ఉత్తీర్ణులైనవారికి మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. మరింత సమాచారం కోసం 6301062819, 9515015133 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మానవతా దృక్పథంతో స్నేహితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - టెక్కలి: ప్రముఖ వైద్యులు డాక్టర్ సిపాన శీను బాబు కుమార్తె అభిషా జన్మదిన సందర్భంగా తన చిన్ననాటి స్నేహితుడు అయినటువంటి శ్యామలరావుకి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మానవతా దృక్పథంతో శనివారం 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చిన్ననాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలో బీసీ సంక్షేమ బాలుర వసతి గృహం ఆవరణ

విశాలాంధ్ర - టెక్కలి: నియోజకవర్గం బిజెపి నాయకులు బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు టెక్కలిలో స్థానిక బీసీ సంక్షేమ వసతి గృహం గృహాన్ని శనివారం సందర్శించారు. వసతిగృహం చుట్టూ రక్షణగోడ నిర్మించని కారణంగా కొంతమంది స్థలాన్ని ఆక్రమణ చేసి బడ్డీలు మరియు వాహనాలు పార్కింగ్ కోసం మట్టితో విస్తీరణ చేస్తూ ఆక్రమాణాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇంత పెద్ద విషయం జరుగుతున్నప్పటికీ వసతి గృహం వార్డెన్ కనీస స్పందన లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని బిజెపి నాయకులు అంటున్నారు. ఇప్పటివరకు అధికారులకు ఎటువంటి ఫిర్యాదు కూడా చేయడం జరగలేదని, ఈ విషయంపై స్థానికులతో మాట్లాడేటప్పుడ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నట్లు తెలిపారు. దీనిపై రెవిన్యూ యంత్రాంగం మరియు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే ఉద్యమాలు తప్పవని ఈ హాస్టల్ కోసం బిజెపి నాయకులు ఎక్కడికైనా వెళ్ళడానికి సిద్ధమని బిజెపి నాయకులు తెలిపారు.

ఘనంగా కవలల దినోత్సవం



విశాలాంధ్ర-కవిటి: కవిటిలోని శ్రీకళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం ప్రపంచ కవలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న ఆరు మంది కవల జంట పిల్లలను వారి తల్లిదండ్రుల సమక్షంలో కేకును కట్ చేసి చిన్నారులకు కవలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఏవో రాణి మాట్లాడుతూ కవలలు ప్రాణాలు వేరైనప్పటికీ వారి యొక్క ఆత్మలు, రూపాలు ఒకేలా ఉంటాయని, సృష్టి ధర్మంలో వీరి యొక్క పాత్ర ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పండి బిందుమాధవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు 27న సెలవు

- ప్రైవేటు యాజమాన్య పరిధిలో ఓటర్లకు పని సర్దుబాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా ఉన్న కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజైన ఫిబ్రవరి 27వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘ ఉత్తర్వుల మేరకు ప్రత్యేక సాధారణ సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్) మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలకు ఓటు హక్కు కలిగి ఉన్న ప్రైవేట్ యాజమాన్యాలు/ సంస్థలలో పని చేస్తున్న వారి ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలను మంజూరు చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున (ఫిబ్రవరి 27) వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతి లేదా షిఫ్ట్‌ల సర్దుబాట్లు, తక్కువ సమయం డ్యూటీ గంటలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలిద్దాం

మున్సిపల్ కమీషనర్ రామారావు

విశాలాంధ్ర - పలాస: ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలించేందుకు మనందరం కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.రామారావు అన్నారు. శనివారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘము కార్యాలయంలో పురపాలక సంఘంలోని వ్యాపారస్తులు కిరాణా షాప్ యజమానులు, పాన్ షాప్ యజమానులు, చికెన్ షాప్ యజమానులు, ప్లాస్టిక్ విక్రయించే అన్ని షాపుల యజమానులతో మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడుక వలన మన పురపాలక సంఘము ప్రజలందరి ఆరోగ్యం దృశ్య ప్రజలను చైతన్యవంతం పరచడానికి మీరు కూడా మీ వంతు కృషిగా ప్లాస్టిక్ కవర్ లు కొనడానికి ఎవరైనా వచ్చిన, అమ్మడం లేదని, మీరు గుడ్డ సంచులు తీసుకొని రావాలని చెప్పవలసిందిగా కమిషనర్ కోరారు. ప్లాస్టిక్ అమ్మకాలుతో ఎవరైనా వ్యాపారస్తులు దొరికినట్లయితే వారికి ప్రభుత్వం వారు 3 సంవత్సరములు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడును అని కమిషనర్ హెచ్చరించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా తొలగించి నట్లయితే పర్యావరణంతో పాటు మన ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందని, ఈ పురపాలక సంఘములో గల ప్రజలలో మీరు కూడా భాగస్వాములు కనుక ప్లాస్టిక్ ని పూర్తిగా రూపుమాపడానికి మీరందరూ కూడా పూర్తిగా సహకరించాలని కమీషనర్ రామారావు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటేష్, ఉదయ్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి అత్మహత్య

విశాలాంధ్ర-పలాస: పలాస సూర్యతేజ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బుడుమూరు యశ్వంత్(17) అనే విద్యార్థి శుక్రవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు. పోలీసులకు తండ్రి బుడుమూరు దుర్గారావు అందించిన ఫిర్యాదు వివరాలు మేరకు యశ్వంత్ తల్లిదండ్రులు పద్మనాభపురం, శివాజీ నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇటుకలు తయారు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. యశ్వంత్ ఈ నెల 20వ తేదిన ఒరిస్సా ప్రాంతం విక్రంపురం గ్రామానికి ఒక వివాహానికి హాజరయ్యి ఇంటికి చేరుకొగా యశ్వంత్ తల్లిదండ్రులు ఇంటర్ పరీక్షలు సమయం దగ్గర పడుతుండగా వివాహానికి ఎందుకు వెళ్లావని మందలించారు. యశ్వంత్ శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే కాలేజికి వెళతానిని చెప్పి వెళ్లి సాయంత్రం సరికి ఇంటికి రాకపోవడంతో యశ్వంత్ తల్లిదండ్రులు కాలేజికి సంప్రదించగా కాలేజి యశ్వంత్ రాలేదని వారు సమాచారం అందించారు. అనంతరం తమ బంధువులు, స్నేహితులు ఇళ్ల వద్ద వాకబు చేసినప్పటి యశ్వంత్ ఆచూకీ లభ్యం కాలేదు.

చివరకు రాత్రి 9.30 గంటల సమయంలో వారు ఇటుకలు తయారు చేసుకుంటున్న ప్రాంతం ఆర్టిపికోలనీ లోని ఒక ఇంటి మేడపై కిటికీకి యశ్వంత్ ఉరి వేసుకోవడాన్ని గుర్తించి కిందకు దింపగా యశ్వంత్ మృతి చెంది ఉన్నాడు. తాము మందలించడంతో మస్థాపం చెంది తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని, మృతి పై తమకు ఎటువంటి అనుమానాలు లేవని మృతుడు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

సంపద తయారీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఈఓపీఆర్డీ శివాజీ పాణిగ్రహి

విశాలాంధ్ర - కవిటి: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఈ ఓ పి ఆర్ డి శివాజీ పాణిగ్రహి అన్నారు. ఈ మేరకు శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెజ్జిపుట్టుగ గ్రామంలో సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, పంచాయితీ కార్యదర్శి చిన్నారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. అలాగే చెత్తతో సంపద తయారీ కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివాజీ పాణిగ్రహి మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు గ్రామాల్లో చెత్తను సేకరించి, వాటిని సేంద్రియ ఎరువుగా మార్చి, రైతులకు అందిస్తాయనీ తెలిపారు. ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడానికి,చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సేకరించే చెత్తను సంపద కేంద్రాలకు తరలించి తడి చెత్తతో ఎరువు తయారు చేస్తారనీ పొడి చెత్తను వేరు చేసి, వాటిని కూడా ఉపయోగిస్తారని తెలిపారు.చెత్తను వేరు చేయడం ద్వారా ఇంటిలో వున్న వ్యర్థాలను వేరు వేరు బుట్టలద్వారా ఇవ్వడం వల్ల కేంద్రంలో పని సులభతరం అవుతుందనీ అన్నారు.సేంద్రియ ఎరువులతో పండిస్తున్న కూరగాయలు మరియు కొబ్బరి వ్యవసాయానికి పంటలకు అధిక దిగుబడి సేంద్రియ ఎరువుతో వస్తుందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బోర్డు బంగ్లా ఆక్రమణపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా!

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం సమీపంలో ఉన్న బోర్డు బంగ్లా ఆక్రమణలపై జిల్లా కలెక్టర్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు, ఆర్డీఓ, సాయి ప్రత్యూషకు ఫిర్యాదు చేశానని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ పూర్వం గంజాం జిల్లాలో ఉన్న బోర్డు బంగ్లా బ్రిటీష్ హయాంలో నిర్మాణం జరిగిందన్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత బోర్డు బంగ్లా. స్థానిక మండల ప్రజా పరిషత్‌కు అప్పగించారని తెలిపారు. ఇటీవల కాలంలో కొంతమంది కబ్జాదారులు దీనిపై కన్నేసి, కరోనా సమయంలో అప్పటి తహశీల్దార్ అండతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారన్నారు. అయితే ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారని, అయితే వారి వద్ద ఉన్న డాక్యుమెంట్‌లో ఉన్న స్థలం ఆక్కడ లేదని స్పష్టం చేశారు. ఈ స్థలంలో 39సెంట్లు భూమి బోర్డు బంగ్లా పేరుతో 219-1బి పేరుతో నమోదై ఉందని, ఈ కబ్జాలపై జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీ ఓకు లిఖితపూర్వకంగా ధరఖాస్తు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, జామి వెంకటరావు, భైరి భాస్కరరావు, బలగ భారతి, నేతింటి విశ్వేశ్వరరావు, బగ్గు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి వర్మ తరపున కూటమి నేతల ప్రచారం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ఎచ్చెర్ల మండలంలో కూటమి నేతలు శనివారం ప్రచారం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలోని అధ్యాపకులను కూటమి నేతలు కలిసి వర్మను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం మద్దతు ప్రకటించిన వర్మను గెలిపించడం వల్ల ప్రయోజనం ఉంటుందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి విశ్వక్సేన్, కూటమి నేతలు వావిలపల్లి రామకృష్ణ, తమ్మినేని శ్రీనివాసరావు తదితర లు పాల్గొన్నారు.

పూర్తిగా పాడైన కిడిమి - దంత రహదారి

విశాలాంధ్ర - జలుమూరు: సారవకోట మండలం కిడిమి నుండి దంత వరకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా పాడైందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రహదారి పూర్తిగా గతకలు మయంగా తయారయ్యింది. ద్విచక్ర వాహన రాకపోకలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డును పరిశీలించి నిధులు మంజూరు చేసి నూతన రహదారి ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తడి - పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర - జలుమూరు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్తతో సంపద తయారీని ప్రజలకు సూచించారు. సారవకోట మండల ఎంపీడీవో పివివి మోహన్ కుమార్ శనివారం శివరాంపురంలో సెడ్‌లను పరిశీలించారు. ప్రతి కుటుంబం చెత్తను వృధా చేయకుండా ఆదాయం వచ్చే సంపద తయారు చేసుకోవచ్చని ఎంపీడీవో పి వి మోహన్ కుమార్ అన్నారు. మన ఇంటిలో చెత్తను దుర్వినియోగం చేయకుండా ప్రభుత్వం ఇచ్చిన వస్తు సామాగ్రిలో చెత్తను వేసి ఉంచితే మీ ముందుకు పంచాయతీ నియమించిన రిక్షాలు వస్తాయని చెత్తను అందజేయాలని ఆయన ప్రజలను కోరారు.

తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలి

విశాలాంధ్ర - హిరమండలం: పంచాయతీ శానిటేషన్ సిబ్బంది ఇంటింటి కి వచ్చి చెత్త సేకరించే సమయంలో తడి, పొడి చెత్తను వేరు చేసి వేర్వేరుగా శానిటేషన్ కార్మికులకు అంద జేయాలనిటెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.గోపాల్‌రావు హిర మండలం మేజర్ పంచాయతీ ప్రజలను కోరారు. పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాలు మేరకు ఈనెల 22, 23 తేది ల్లో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం హిరమండలం మేజర్ పంచాయతీ లోని టౌన్, పాత హిర మండలం కు చెందిన సుమారు గా 1500 ఇళ్ళ ల్లో ని ప్రజలు కు శానిటేషన్ కార్మికులు గ్రీన్ అంబాసిడర్‌లు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వర కార్తీక్ మైక్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ గోపాల్‌రావు పంచాయతీ లోని చెత్త సేకరణకేంద్రం ను పరిశీలించి చెత్త సేకరిణ, వర్మీ కంపోస్ట్ తయారు తదితర సూచనలు సలహాలు శానిటేషన్ సిబ్బంది కి తెలిపారు, డి ఆర్ పి సి, ఎఫ్ టి సి కన్న బాబు పంచాయతీ సిబ్బంది, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కార్తీక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా అప్పలరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: రాష్ట్ర మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు జన్మదిన వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.శనివారం బెండిగేటు షిరిడీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అనంతగిరి సర్పంచ్ కె. మల్లేశ్వరరావు నివాసం వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.పలాస నియోజకవర్గ అభివృద్ధి లో మంత్రిగా తన దైన ముద్ర వేశారని కొనియాడారు.మొదటి నుంచి ప్రముఖ వైద్యునిగా గుర్తింపు తెచ్చుకుని సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పేదల పక్షపాతిగా నిలిచారని పలువురు వక్తలు అన్నారు.వైఎస్ఆర్సీపీ అభివృద్ధి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా నిలిస్తూ భరోసా ఇచ్చే నాయకుడు అప్పలరాజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి రాజారావు,ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్,వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి దువ్వాడ మదుకేశ్వర రావు,మాజీ అధ్యక్షులు పి గురయ్య నాయుడు,సర్పంచ్ లు వడ్డి కరుణాకర్, అట్టాడ గోపి,గూడ ఈశ్వర్ రావు,బచ్చలి ధర్మారావు,అంబటి శ్రీను, విద్యా సాగర్,ఎంపీటీసీ లు కామేశ్వర రావు,వెంకన్న మండల విప్ తీర్రి గుణా,వైస్ ఎంపీపీ వంక రాజు,చింత హేమరావు,గొరక ల రామారావు తదితరుకు పాల్గొన్నారు.

పలాస: మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు జన్మదిన సందర్భంగా శనివారం ప్రగతి భవన్ వద్ద పట్టణ వైసిపి అధ్యక్షులు శిష్టు గోపి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మంత్రిగా పలాస అభివృద్ధిలో డాక్టర్ సీదిరి తన దైన ముద్ర వేశారని, కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన ముందుండేవారని అన్నారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు బోర కృష్ణారావు, సింహాచలం, కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, కౌన్సిలర్ ప్రతినిధి పోతనపల్లి హరి, బత్తిని లక్ష్మణ్, బిరాటి వల్లభరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనతోనే అభివృద్ధి సాధ్యం

మందస ఎంపీపీ డొక్కరి దానయ్య

విశాలాంధ్ర-మందస: పలాస నియోజకవర్గం అభివృద్దే ద్యేయంగా పని చేసి అన్ని వర్గాల ప్రజలు రైతులు ఆదరాభిమానాలను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు పొందారని మందస ఎంపిపి డొక్కరి దానయ్య మందస మండలం వైసిపి అద్యక్షులు దల్లి జానకి రావు రెడ్డి అన్నారు. శనివారం మండలం మందస, బాహడపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన మందస తో పాటు మండలాన్ని గత వైసిపి ప్రభుత్వ పాలనలో మాజీ సిఎం వై ఎస్ జగన్ చేయూతతో ఎంతో అభివృద్ధి కి కృషి చేసారని డాక్టర్ సిదిరి అప్పలరాజు సేవలను ఈ సందర్భంగా కొనియాడారు .మండల వైసిపి అద్యక్షులు దల్లి జానకీరావు రెడ్డి బర్త్ డే కేక్ ను కట్ చేసారు.ఆసుపత్రులకు వెళ్లి పాలు పండ్లు,రొట్టెలు పార్టీ కార్య కర్తలు రోగులకు అందించారు.ప్రజలకు స్వీట్లు పంచారు .స్థానిక వాసు దేవ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పీటీసీ సవర చంద్రమ్మ,వైసిపి సీనియర్ నాయకులు గౌడు కుర ,కర్రి గోపాల కృష్ణ, చింతాడ గణపతి , మద్దిల రామారావు, బి.వెంకట రమణ,స్థానికులు ఎస్. జగన్,జి. తిరుపతి రెడ్డి,ఎస్ కిషోర్, సి ఎచ్ లక్ష్మణరావు,మందస మండలం లోని ఎంపీటీసీ లు సర్పంచులు ,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన

విశాలాంధ్ర - కొత్తూరు: మండలం మహాసింగి గ్రామంలో వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో కేడర్ యువతకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవరావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, జాబ్స్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, ఓటరు కార్డు, పాన్ కార్డు, ఆరోగ్యశ్రీకార్డు, భూమి పాస్ పుస్తకం పొందాలి అని అన్నారు. వీటి ప్రాధాన్యతను వివరించారు. మొబైల్ ఉపయోగించి జాబ్ కార్డ్ పనిదినములు, పేమెంట్, పోస్టల్, బ్యాంక్ లింకప్, రెవెన్యూ ల్యాండ్ 1బి, అడంగల్ పరిశీలన చెయ్యడం, గిరిపోర్టర్ పరిశీలన విషయాలు పై రిసోర్స్ పర్సన్. హరీష చెప్పడం అయింది. అలాగే ఆర్.ఓ.ఈఎఫ్ భూములు, రెవెన్యూ భూములు పట్టాలు పొందే విధానము, సమస్యలు పై అధికమించుట గూర్చి ఎటువంటి డాక్యుమెంటరీ పొంది ఉండాలి అనే అంశం పై రిసోర్స్ పర్సన్ కే..దాసునాయుడు వివరించడం అయింది. ఈ శిక్షణ నిమిత్తం కొత్తూరు, భామిని, సీతంపేట 3 మండలాలు నుంచి 13 గ్రామాలు నుంచి 36 మంది యువకులు పాలుగోవడం అయింది. శిక్షణ తరువాత గ్రామాలకు వెళ్ళి ప్రజలు కోసం పనిచెయ్యాలి అని ప్రణాళిక చెయ్యడం అయింది. వెలుగు కార్యకర్తలు నాగరాజు, నాగేశ్వరరావు, ఆనంద్ పాల్గొన్నారు.